క్లుప్తంగా

30న మున్సిపల్ సమావేశం

పుంగనూరు: మున్సిపాలిటీ సాధారణ సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో రూ.20 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

కళ్లద్దాల పంపిణీ

సోమల: మండలంలోని పెద్దఉప్పరపల్లె పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలకు చెందిన 61 మందికి జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా కళ్లద్దాలను మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గంగాధరం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, నేతలు బషీర్, జిలాని, వైద్యాధికారి బాలాజీ, సూపర్‌వైజర్లు చంద్రమ్మ, అమరావతి, ఆంజినేయులు పాల్గొన్నారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి పూజలు

కుప్పంరూరల్: పట్టణంలోని హెచ్‌పీ రోడ్డులో వెలిసిన షిరిడీ సాయి బాబా ఆలయంలో మంగళవారం దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అభిషేకం, గణపతి హోమం, 7 గంటలకు సాయిబాబా, దత్తాత్రేయ స్వాములకు క్షీరాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఎమ్మెల్సీ భరత్ భార్య దుర్గ పాల్గొని భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. దత్తాత్రేయ జయంతి వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.


ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

ఇండియన్ బ్యాంక్ సేవలు భేష్


ఇండియన్ బ్యాంకు సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ

బైరెడ్డిపల్లె: ఇండియన్ బ్యాంక్ సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు. బైరెడ్డిపల్లె ఇండియన్ బ్యాంకులో మంగళవారం 50 సంవత్సరాల సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, రైతుల రుణాలను విరివిగా ఇవ్వడంతో పాటు నగదు లావాదేవీలు నిర్వహించడంలో సిబ్బంది సేవలను కొనియాడారు. జోనల్ మేనేజర్ సెల్వరాజ్, ఉప జోనల్ మేనేజర్ రాజేష్, బ్యాంకు మేనేజర్లు సుబ్రమణ్యం, గౌతమ్‌కుమార్, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

అంజనాద్రిలో ఘనంగా పౌర్ణమి వేడుకలు


మాట్లాడుతున్న క్రిష్ణమూర్తి రెడ్డి

పలమనేరు: మండలంలోని మొరం పంచాయతీ అంజనాద్రిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి నుంచి వచ్చిన అక్షింతలను నిర్వాహకులు భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా హిందూ సనాతన ధర్మాన్ని క్రిష్ణమూర్తి రెడ్డి, ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు ఈశ్వరయ్య భక్తులకు విపులంగా వివరించారు.

డీఈఓకు బీటీఏ వినతి

చిత్తూరు కలెక్టరేట్ : సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్ డేగా నిర్వహించాలని బీటీఏ జాతీయ సలహాదారు ఆంజనేయులు కోరారు. ఈ మేరకు సంఘ నాయకులు మంగళవారం డీఈఓ విజయేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనవరి 3వ తేదీ సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా టీచర్స్‌డేగా నిర్వహించాలని కోరారు. సంఘ నేతలు రామచంద్రయ్య, విజయమోహన్, రెడ్డెప్ప పాల్గొన్నారు.


వి.కోటలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ


గుంజార్లపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ భరత్


నెర్నిపల్లిలో పోటీల ప్రారంభంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

ఆణిముత్యాలను వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

- ఎమ్మెల్యే వెంకటేగౌడ
- అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువత


క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ సుధీర్


చంద్రమాకులపల్లెలో..


సోమల: క్రీడాకారులతో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి


కల్లూరు హైస్కూల్లో..


పలమనేరులో బ్యాటింగ్ చేస్తున్న చాముండేశ్వరి

వి.కోట: గ్రామాల్లో దాగి ఉన్న ఆణిముత్యాల్లాంటి ఆటగాళ్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం దేశ చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 తేదీ నుంచి ఫిబ్రవరి 10 తేదీ వరకు గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో పోటీలు నిర్వహిస్తారన్నారు. నెర్నిపల్లి సచివాలయ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై ప్రారంభించారు. పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్, ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, వైస్ ఎంపీపీలు డాక్టర్ తమీమ్, లక్ష్మణ్‌రెడ్డి, మండల కన్వీనర్ బాలగురునాథ్, సింగిల్ విండో చైర్మన్లు గోపిరెడ్డి, శ్రీరాములురెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, ఎంఈఓలు చంద్రశేఖర్, మురుగేష్, నేతలు శశికళ, కుమార్‌రాజా, అక్మల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు భరోసా

స్థానిక తహసీల్దార్ కార్యలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు గత 15 రోజులుగా చేస్తున్న ధర్నా శిబిరం వద్దకు మంగళవారం ఎమ్మెల్యే వెంకటేగౌడ చేరుకుని వారికి భరోసా కల్పించారు. వారి న్యాయమైన కోర్కెలను త్వరలోనే సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండలంలోని 20 గ్రామ సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గుంజార్లపల్లి సచివాలయ పోటీలను ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ దండపాణి, ఎంపీడీఓ హేమమాలిని పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయలన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండలంలోని 13 సచివాలయాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్ బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు,ఉప సర్పంచ్ వసంతమ్మ,పీఎల్ఆర్ రాజారెడ్డి, శ్రీరాములు, మండల స్పెషలాఫీసర్ శివకుమార్ రాజు, ఎంపీడీఓ నాగరాజా, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంఈఓలు శివరత్నమ్మ,శ్రీరాములు, హెచ్‌ఎం నాగరాజ, పీడీ కరుణానిధి, నేత వెంకటరమణ పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ, మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం నుంచి మొదలయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి ప్రారంభించారు. అదే విధంగా సచివాలయాల పరిధుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు, గ్రామాల్లో జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సచివాలయాల సిబ్బందితో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు మండీసుధా, రహీంఖాన్, హైదర్, నాగరాజు, నయాజ్, కిరణ్, శ్యామ్, ఎంఈఓ బాలసుందరం పాల్గొన్నారు.

- గంగవరం మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం నుంచి సచివాలయాల పరిధిలో ప్రారంభమయ్యాయి. గంగవరం మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, గిరిరాజారెడ్డి, శ్రీరాములురెడ్డి, ఎంపీడీఓ విశ్వనాథరెడ్డి, ఈవోఆర్డీ ప్రసాద్ పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్రా మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణంతో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ లలిత, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు జయరాం, కౌన్సిలర్లు భారతి, నరసింహులు, రామకృష్ణంరాజు, నేతలు నరేష్, ఖాదర్‌బాషా, రాజేష్, సురేష్, కిషోర్, కుమార్ పాల్గొన్నారు.

- చంద్రమాకులపల్లెలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఆడుదాం ఆంధ్రా స్పెషలాఫీసర్, జిల్లా ఉద్యానవనశాఖాధికారి మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, ఎంపీడీఓ నారాయణ, తహసీల్దార్ సీతారామన్, వెటర్నరీ ఏడీ మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు చెంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ వేమారెడ్డి పాల్గొన్నారు.

సదుంలో ..

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను మంగళవారం జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. బూరగమంద, ఊటుపల్లె, తిమ్మానాయనపల్లె, చింతలవారిపల్లె, అమ్మగారిపల్లె, నడిగడ్డ సచివాలయాల్లోనూ పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమణ, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీలు విజయశేఖర్, రెడ్డెప్ప, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఇబ్రహీంఖాన్, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ అమరనాథ్, ఎంఈఓ ఇందిర, శ్రీనివాసులు, ఎంపీటీసీలు రమణమ్మ, లక్ష్మి, సర్పంచ్‌లు సుధారాణి, అన్వర్‌బాషా, హేమలత, నాగిరెడ్డి, అరుణమ్మ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె సచివాలయం పరిధిలో క్రీడలను ప్రారంభించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూల్లో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి ప్రారంభించారు. 11 సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, ముర్వత్‌బాషా, ఎంపీటీసీలు పి.చంద్ర, రెడ్డీ అహ్మద్, సర్పంచ్‌లు షుకూర్, నటరాజ, ప్రతాప్‌రెడ్డి, ఎంఈఓలు సిద్దరామయ్య, తాతయ్య, రఫీ, ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్ పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: పెద్దపంజాణి, శంకర్రాయలపేట, రాజుపల్లి, పెద్దకాప్పల్లి సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోటీలను ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తితో కలసి ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి రవికుమార్, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, తహసీల్దార్ లోకేశ్వర రావు, ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఈఓపీఆర్డీ శారదా దేవి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సర్పంచ్ అఖిల, నేతలు జాఫర్, రెడ్డిబాషా పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: పుదిపట్ల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూ రమణ, సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ సుధాకర్, ఎంఈఓ కేశవరెడ్డి, హెచ్‌ఎం పద్మజ, పీడీలు రామచంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: 18 గ్రామ సచివాలయాలలోని పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం ఆడుదాం ఆంధ్రా

కుప్పంరూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ఎమ్మెల్సీ భరత్ ప్రారంభించారు. మున్సిపల్ చైర్మెన్ డా. సుధీర్, కౌన్సిలర్లు హఫీజ్, నాగరాజు, సయ్యద్ ఆలీ, జగన్, గణపతి పాల్గొన్నారు. అదేవిధంగా రామకుప్పం ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడలను ప్రారంభించారు. ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యులు నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మురళి, యువత అధ్యక్షుడు యశ్వంత్‌రెడ్డి, ఎంపీడీఓ రాధాకృష్ణ ఉన్నారు.


పెద్దపంజాణిలో..


రామకుప్పంలో..


పుదిపట్లలో..


గణేష్‌పురంలో బహుమతులు అందజేత


ఓయస్ కొత్తూరులో..


గంగవరంలో..


పుంగనూరులో..


సదుంలో..


రొంపిచెర్లలో..


బైరెడ్డిపల్లెలో..

దత్తాత్రేయ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

పలమనేరు: పట్టణంలోని మదనపల్లి రోడ్డులోని సాయిబాబా ఆలయంలో మంగళవారం జరిగిన దత్తాత్రేయ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ గంగవరం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్కడ జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇందులో గంగవరం నేతలు మోహన్‌రెడ్డి, చంద్రప్ప, గిరిరాజారెడ్డి, శ్రీరాములు రెడ్డి పాల్గొన్నారు.


ఆలయంలో నేతలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

శాస్త్రోక్తంగా సత్యనారాయణ వ్రతం

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధంగా ఉన్న శ్రీవరదరాజుల స్వామి ఆలయంలో ఆలయ అర్చక వేద పండితులు శాస్త్రోక్తంగా సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా శ్రీవరదరాజుల స్వామి ఆలయంలో వెలసిన మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ అలంకార మండపంలో సత్యనారాయణ స్వామి అవతారంలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. భక్తులు హాజరై సత్యనారాయణ వ్రతం ఆచరించారు. రాత్రి స్వామివారు గరుడ వాహనంపై పురవీధుఊరేగారు. భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


ఆలయంలో అర్చకులు చేస్తున్న సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు

అంగన్‌వాడీలో యథావిధిగా కొనసాగుతున్న సేవలు

పలమనేరు: పట్టణంలోని అన్ని అంగన్‌వాడీల్లో లబ్ధిదారులకు అవసరమైన సేవలు ఆయా సచివాలయాల సిబ్బంది ద్వారా అందుతున్నాయి. ఆ మేరకు కేంద్రాల్లో సేవలను స్థానిక సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, సూపర్‌వైజర్‌లు ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ అవసరమైన సదుపాయాలను కల్పించారు. చిన్నారులకు భోజనాన్ని సైతం అందించారు. అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెలో ఉన్నప్పటికీ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నట్టు సీడీపీఓ తెలిపారు.


గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న సచివాలయ సిబ్బంది


పౌష్టికాహారాన్ని అందిస్తున్న సచివాలయ సిబ్బంది


పలమనేరులోని అంగన్‌వాడీ కేంద్రంలో భోజనాలు చేస్తున్న చిన్నారులు